**విలేకరులు కావలెను**

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం


MANA VAARTHA






హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల,సిద్దిపేట మంగళవారం 11 ఫిబ్రవరి 2025 పేజీలు : 4 వెల : 2.00


## మినీ మేడారం జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి




ములుగు జిల్లాలో మినీ వేడారం ఏర్పాట్లను మంత్రి దనసరి సీతక్క పరిశీలించారు.ముందుగా మేడారంలో సమ్మక్క సారలమ్మ వనదేవతలను దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. మినీ మేడారం జాతర సందర్భంగా భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి అన్నారు. ముందుగా జంపన్న వాగు స్నాన ఘట్టాలు పరిశీలించిన మంత్రి అనంతరం మేడారం సమ్మక్క సారలమ్మ పూజరులతో సమావేశమైనారు.ఈ నెల 12 నుంచి మినీ మేడారం జాతర ఈ నెల 12 నుంచి నాలుగు రోజుల పాటు జరిగే మినీ మేడారం జాతరకు 10 లక్షల నుంచి 20 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందన్నారు. దీనికి అనుగుణంగా ఏర్పాట్లు చేశామన్నారు. జాతర సందర్భంగా నిరంతరం విద్యుత్ సరఫరా చేయడమే కాకుండా వైద్య సిబ్బంది 24 గంటల పాటు అందుబాటులో ఉంచాలన్నారు.వైద్యశాఖ అన్ని రకాల మందులను ఉంచాలని, అత్యవసర సమయాల్లో ఇబ్బందులకు గురయ్యే వారిని జిల్లా కేంద్రాలకు తరలించేందుకు వెహికల్స్ సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.దాదాపు 5 కోట్ల 30 లక్షల రూపాయలతో వివిధ పనులను పూర్తి చేశామన్నారు.జాతరను పురస్కరించుకొని పలుచోట్ల ప్రత్యేకంగా మరుగు దొడ్లను ఏర్పాటు చేశామని, తాగునీటి కొరత ఏర్పడకుండా నిరంతరం నీటిని సరఫరా చేస్తామన్నారు. నాలుగు రోజుల పాటు జరిగే జాతరను పురస్కరించుకొని ఆర్టీసీ అధికారులు హనుమకొండ జిల్లా కేంద్రం నుంచి నిరంతరం బస్సులను మేడారం నడిపించనున్నారని, జాతరకు వచ్చే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వర్తిస్తుందని తెలిపారు.ఆమె వెంట ఎండోమెంట్ ఈవో రాజేంద్రన్, పూజారుల సంఘం అధ్యక్షులు సిద్ధ బోయిన జగ్గారావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, గ్రంథాలయ శాఖ చైర్మన్ బానోత్ రవిచందర్, పూజారులు, ఎండో మెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. అధిక సంఖ్యలో భక్తులు వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు ముందుగా ధర్మగుండంలో స్నానాలు ఆచరించిన తర్వాత కోడె మొక్కులతో పాటు ఇతర మొక్కులు తీర్చుకున్నారు.పరివార దేవతలను సైతం దర్శించుకుని పూజలు నిర్వహించారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తలనీలాలు సమర్పించుకొని సేవలో తరించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో వినోద్ రెడ్డి ఆలయ సిబ్బంది పర్యవేక్షణ చేశారు. దాదాపు 60 వేలకు పైగా మంది స్వామి వారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. స్వామివారి దర్శనానికి దాదాపు నాలుగు గంటలకు పైగా సమయం పడుతోంది. సాయంత్రం వరకు పరిస్థితి ఇలాగే ఉంటుందని అధికారులు పేర్కొన్నారు.


మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

epaper

చదవడానికా QR కోడ్‌ను స్కాన్ చేయండి

http://manavaartha.net

MANA VAARTHA


## దోమలతో విలవిలలాడుతున్న ప్రజలు



**-నివారణ చర్యలలో అధికారులు విఫలం...**

**-ఫాగింగ్ మిషన్లు కార్యాలయాలకే పరిమితం...**

**జమ్మికుంట, ఫిబ్రవరి 10( మన వార్త ప్రతినిధి సంపత్):**జమ్మికుంట పట్టణంలో మునుపెన్నడూ లేనంత స్థాయిలో దోమలు విజృంభిస్తున్నా దోమల నివారణ చర్యలలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు.దోమలు కుట్టడంతో జనం అల్లాడిపోతున్నారు. రాత్రి పగలు తేడా లేకుండా జనావాసాల పైకి దండయాత్ర చేస్తున్నాయి. దోమల వల్ల ప్రజలు పలు రకాల రోగాలకు గురవుతున్నారు. ప్రాణి చిన్నదే కాని పెద్ద ప్రాణాలకు ముప్పు కలిగిస్తుంది. దోమల నివారణకు దోమల బ్యాట్లు, రీఫిల్స్, దోమల కాయిల్స్ వాడుతున్నా ఫలితం కనిపించడం లేదు.దోమకాటు కారణంగా ప్రజలు జ్వరాలబారిన పడుతున్నారు. దోమకాటు బాధితులు పలు రుగ్మతలతో బాధపడుతూ ఆసుపత్రుల పాలవుతున్నారు. వాటి నివారణకు అధికారులు తీసుకుంటున్న చర్యలు శూన్యమని పలువురు అభిప్రాయపడుతున్నారు.ప్రజలను చైతన్యపరుస్తూ ప్రతీ శుక్రవారం చేపట్టే డ్రై డే ఇప్పుడు ఎక్కడా.!దోమల కాట్లతో కాళ్ళు, చేతులు మండిపోతున్నాయని, జనం నానా అవస్థలు పడుతున్నా అటు ప్రజా ప్రతినిధులు కాని, ఇటు అధికార యంత్రాంగం కాని పట్టించుకోవడం లేదని జనం మండిపడుతున్నారు. పన్నుల వసూలలో శ్రద్ధ ప్రజల ప్రణాలలో లేదు..ఇంటి పన్ను, నల్లా పన్నులు సకాలంలో కట్టేవరకు వెంటబడి కట్టించుకునే అధికారులకు ప్రజల ప్రాణాల రక్షణ చర్యల పై దృష్టి పెట్టడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. వాడ వాడ, గల్లి గల్లికి ఫాగింగ్,మురికికాలువలలో ఆయిల్ బాల్స్, దోమల మందు పిచికారి చెయ్యాలని కోరుతున్నారు.

## తిరుమల: అలిపిరి చెక్ పాయింట్ దగ్గర బారులు తీరిన వాహనాలు

# ఇబ్బంది పడుతున్న భక్తులు




తిరుమల స్వామి దర్శనానికి వెళ్లే భక్తులు ఇబ్బంది పడుతున్నారు. కొండపైకి కొన్ని నిషేధిత వస్తువులు తీసుకెళ్లడం.. అన్యమతాల పేరుతో ఉన్న వాహనాలు వెళ్లడం వంటి ఘటనలు ఇటీవల చోటు చేసుకున్నాయి.ఇలాంటి వాటిని అరికట్టేందుకు అలిపిరి చెక్? పోస్టు వద్ద వాహనాలను తనిఖీ చేసి పంపుతారు. ప్రస్తుతం ప్రైవేట్? వాహనాలపై అధికారులు నిఘా పెట్టి.. క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. దీంతో అలిపిరి పాయింట్? వద్ద భారీగా ట్రాఫిక్? జాం కావడంతో తిరుమల వెళ్లే భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. దర్శనం స్లాట్? బుక్? చేసుకున్న సమయానికి కొండపైకి చేరుకుంటామా లేదా అనే సందిగ్ధంలో పడిపోయారు. మూడు రోజులుగా తిరుమలలో రద్దీ పెరిగింది. భారీగా భక్తులు ప్రైవేట్? వాహనాల్లో రావడంతో అలిపిరి చెకింగ్? పాయింట్? వద్ద ఆలస్యమవుతుంది. క్షుణ్ణంగా తనిఖీలు చేసిన తరువాతనే వాహనాలను కొండపైకి అనుమతిస్తున్నారు. వాహన తనిఖీలు ఆలష్యం కావడంతో వాహనాలు బారులు తీరాయి. దాదాపు గంట సమయం పడుతుందని తిరుమల శ్రీవారి భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## కరీంనగర్ టు దుబాయ్..క్రిప్టో కరెన్సీ వ్యాపారి రమేశ్ గౌడ్ హవాలా దందా




ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో జరిగిన క్రిప్టో కరెన్సీ మోసాల్లో కొత్త కోణం వెలుగులోకి వచ్చింది.కరీంనగర్ జిల్లాలో క్రిప్టో కరెన్సీ పేరిట సుమారు రూ.వంద కోట్లకుపైగా వసూలు చేసి విదేశాలకు పారిపోయే క్రమంలో పోలీసులకు చిక్కిన రమేశ్ గౌడ్.. హవాలా మార్గంలో దుబాయ్ కి సుమారు రూ.35 కోట్లు తరలించినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. ఇదే కేసులో నిందితుడికి అనుకూలంగా వ్యవహరించారనే ఆరోపణలతో కరీంనగర్ సీఐడీ డీఎస్పీని ఇప్పటికే సరెండర్ చేశారు. ఉమ్మడి జిల్లాలో రెండేళ్లుగా క్రిప్టో కరెన్సీ పేరిట మల్టీలెవల్ మార్కెటింగ్ జోరుగా సాగుతోంది.మధ్యతరగతి ప్రజలను టార్గెట్ గా చేసుకుని ఇందులో ఎక్కువ మందిని చేర్పిస్తే ఫారిన్ టూర్లు, కమీషన్లు అని ఆశ చూపడంతో చాలా మంది కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టారు. ఈ బిజినెస్ కారణంగా రియల్ ఎస్టేట్ రంగంపై తీవ్ర ప్రభావం పడింది. ఒక్కొక్కరు రూ.లక్ష నుంచి రూ.కోటి, రూ.2 కోట్లు ఇన్వెస్ట్ చేసి మోసపోయారు. ఇలాంటి ఏజెంట్లలో రమేశ్ గౌడ్ ఒకడు. జనగామ జిల్లా రఘునాథపల్లి మండలానికి చెందిన ఇతను ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రూ.100 కోట్ల వరకు వసూలు చేసినట్లు తెలిసింది.డబ్బంతా ఇక్కడే ఉంటే ఎప్పటికైనా దొరికిపోతామని ముందుజాగ్రత్తతో అతడు హవాలా రూపంలో దుబాయ్ కి డబ్బులు పంపించాడు. దాదాపు రూ.35 కోట్ల వరకు డాలర్ల వరకు డ్రా చేసుకుని అక్కడే ఆస్తులు కొనుగోలు చేశాడు. అలా అక్కడ పదేళ్ల వరకు నివసించేలా వీసా కూడా సంపాదించాడని సీఐడీ అధికారులు గుర్తించారు.

# వాలీబాల్ కిట్టు అందజేత...



**లక్షెట్టిపేట ( మన వార్త రిపోర్టర్ మధు చారి )** జన్నారం మండలంలోని రొటీగూడ గ్రామ యువకులకు రొటీగుడ గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఉప్పు శ్రీనివాస్ ఆధ్వర్యంలో వాలీబాల్ కీట్ ను అందజేశారు.యువత చెడువ్యసనాలకు దూరంగా ఉండాలని, క్రీడలతోపాటు చదువులో రాణించాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

# బస్తీ సమస్యల పరిష్కారం అభివృద్ధే నా ధ్యేయం

**–తిరుమలగిరి బస్తీ పర్యటనలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్..**



**కంటోన్మెంట్ ఫిబ్రవరి 10 మనవార్త జిల్లా ప్రతినిధి అంతోని :** నియోజకవర్గ బస్తీ పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ తిరుమలగిరి వార్డు 7 లోని తిరుమలగిరి విలేజ్,వనిత సొసైటీ, సెయింట్ ఆంథోనీ చాపెల్,వీరభద్ర స్వామి దేవాలయం,సగమాత చర్చ్ ఏరియాల్లో బస్తీ పర్యటన చేపట్టారు.ఈ పర్యటనలో ముఖ్యంగా భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ సరిగాలేకపోవడం,బోర్ వాటర్,తాగునీరు అస్తవ్యస్త సరఫరా , అంతర్గత రహదారులు ఏర్పాటు ఆవశ్యకతలను గుర్తించిన ఎమ్మెల్యే వీటి పరిష్కారం తన బాధ్యత అని, కంటోన్మెంట్ బోర్డు అధికారుల దృష్టికి ఈ సమస్యలను తీసుకుని వెళ్లి అభివృద్ధి కోసం నిధులను మంజూరు చేయిస్తానని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి తోడ్పాటు తో నిధులను నియోజకవర్గానికి తీసుకుని వచ్చి ప్రజల మద్దతుతో అభివృద్ధి చేస్తానని బస్తీ వాసులకు హామీ ఇచ్చారు.ఈ బస్తీ పర్యటనలో ఎమ్మెల్యే వెంట వార్డు నాయకులు రేమండ్ హార్ ఉడ్,నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు భవాని సుందర్ రాజన్,మురళీ ముదిరాజ్,సరిత, రాకేష్,నరేష్, రాజేష్, అశోక్ మరియు స్థానిక బస్తీ పెద్దలు పాల్గొన్నారు.

## రైతు మహాధర్నా మద్దతుగా కదలిన మారబోయిన రవి కుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 10 (మన వార్త ప్రతినిధి)** కొడంగల్ గడ్డ పై పిబ్రవరి 10 తేదీన బీ ఆర్ ఎస్ రైతు మహా ధర్నా కు బయలుదేరిన బి ఆర్ఎస్ యువ నాయకుడు మరబోయిన రవి యాదవ్ కేటీఆర్ పిలుపుమేరకు రైతు ధర్నా ను విజయవంతంగా చేయాలని సోమ వారం శేరిలింగంపల్లి నుంచి ర్యాలీ గా బయలు దేరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా ఎన్ని సార్లు రైతులని మోసగిచ్చి మభ్యపెట్టి రైతులని ఏ మార్చుతారని రైతులను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం పై టిఆర్ఎస్ నాయకుల పోరాటం ఆగదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పిన మాట ప్రకారం ఆచరణలో చూపి రైతు భరోసా వెంటనే తీర్చాలని టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం అని కోరుతూ ధర్నాకు మద్దతుగా నిలిచారు. బీ ఆర్ఎస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతులకు అండగా ఉంటుందని మారబోయిన రవి యాదవ్ ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు.

# గజ్వేల్ లో శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి వార్షికోత్సవం



**గజ్వేల్ ఫిబ్రవరి 10(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ వార్షికోత్సవం మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తుండగా, సోమవారం అభిషేకం, హోమం కుంకుమార్చనలు కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎల్లమ్మ తల్లి ఆలయ సముదాయంలో మహిళలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, అమ్మవారి నామ స్మరణతో మార్మోగింది. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు గౌడ సంఘం ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలతో పాటు మహా అన్న ప్రసాదం అందజేశారు ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్ డీ సీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ అమ్మ దయ ఉంటే అంతా మంచి జరుగుతుందని గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం గౌడ సంఘం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అందించిన ఈ సందర్భంగా గుర్తు చేశారు, గజ్వేల్ గౌడ సంఘం అధ్యక్షులు లింగంగారి రాజా గౌడ్.రాజశేఖర్ శర్మ పంతులు మాట్లాడుతూ గ్రామ దేవతలను పూజిస్తే అంతా మంచే జరుగుతుందని, రేణుకా ఎల్లమ్మ తల్లి ఆశీర్వాదంతో అందరూ బాగుండాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా లోక కళ్యాణార్థమై ప్రతి ఏటా జాతర మహోత్సవాలు, వార్షికోత్సవ సంబరాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమాల్లో గౌడ్ సంఘం కమిటీ సభ్యులు పంజాల గణేష్ గౌడ్, సింగీతం అశోక్ గౌడ్, జంగం శ్రీనివాస్ గౌడ్, జంగం శ్రీనివాస్ గౌడ్, జంగం బలరాం గౌడ్, తాళ్ల నాగరాజుగౌడ్, పంజాల రాజ మల్లయ్య గౌడ్, అప్కరి సుధాకర్ గౌడ్, జంగం వెంకటే గౌడ్, పంజల రాజు గౌడ్, బాలయ్యగారీ స్వామి గౌడ్, అంకుర్ గారి భూమా గౌడ్, సత్యనారాయణ గౌడ్, మల్లికార్జున్ గౌడ్,బబ్బురి స్వామి గౌడ్, సంగుపల్లి నరసింహులు గౌడ్, నక్క రేగొండ గౌడ్, మురళి గౌడ్,పంజాల శంకర్ గౌడ్,రాయపోల్ దుర్గాప్రసాద్ గౌడ్,సంగుపల్లి తిరుపతి గౌడ్, బొర్జ నర్సాగౌడ్.

## సామాన్య భక్తులకు శీఘ్రంగా దర్శనమయ్యే విధంగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్న రాజన్న ఆలయ ఈవో .కె.వినోద్ రెడ్డి



**–హర్షం వ్యక్తం చేస్తున్న వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి భక్తులు..**

**వేములవాడ ఫిబ్రవరి 10 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. స్వామి వారికి ఇష్టమైన రోజు కావడంతో అధిక సంఖ్యలో భక్తులు వచ్చారు. ముందుగా ధర్మగుండంలో స్నానాలు ఆచరించిన తర్వాత కోడె మొక్కులతో పాటు ఇతర మొక్కులు చెల్లించుకున్నారు. పరివార దేవతలను సైతం దర్శించుకుని పూజలు నిర్వహించారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తలనీలాలు సమర్పించుకొని సేవలో తరించారు.దీంతో సామాన్య భక్తులకు ధర్మదర్శనంలో లోటుపాట్లు ఇబ్బందులు లేకుండా ఈవో కె.వినోద్ రెడ్డి క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నారు. సామాన్య భక్తులకు శీఘ్రంగా దర్శనమయ్యే విధంగా కృషి చేస్తున్న ఈవో కె. వినోద్ రెడ్డి తీరుపై భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఆలయ అధికారులకు,ఎస్పిఎఫ్ సిబ్బందికి ఈవో పలుహౌసూచనలుహౌచేశారు.

## అసమగ్రంగా జరిగిన బీసీ సర్వేను మళ్లీ శాస్త్రీయంగా రీసర్వే చేయడం ఒక్కటే మార్గం




**వేములవాడ ఫిబ్రవరి 10 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ కుల సర్వే పారదర్శకంగా, పటిష్టవంతంగా,సంపూర్ణంగా , శాస్త్రీయంగా జరుగలేధని,ఆధార బాధరగా చేపట్టిన సమగ్ర సర్వే తప్పుల తడకగా మారి గతంలో ఉన్న బీసీ జనాభా 51 శాతం కంటే పెరుగాల్సింది పోగా,ప్రస్తుత సర్వేలో 5 శాతం తగ్గించి,46 శాతం చూపించడం చాల విడ్డూరంగా ఉందని,ఈ రోజు వేములవాడ ఉత్తర తెలంగాణ జిల్లాలకు చెందిన బీసీ సాధికారిత సంఘం కార్యాలయంలో జరిగిన బీసీ నేతల సమావేశం లో జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే పూర్తిగా అసమగ్రంగా ఉన్నందున మళ్లీ శాస్త్రీయంగా రీసర్వే చేయడం ఒక్కటే మార్గం అని ప్రభుత్వానికి నరేందర్ సూచన చేశారు.బీసీ బిడ్డల బలిదానాలవలన,త్యాగాలవలన తెలంగాణ వచ్చిందని అలాంటిది బీసీల జనాభ తగ్గిస్తే రిజర్వేషన్లతో పాటుగా సంక్షేమ కార్యక్రమాలు తగ్గుతాయని నరేందర్ అన్నారు.జిల్లా బీసీ సాధికారిత సంఘం కార్యక్రమాల నిర్వహణ కమిటీ కన్వీనర్ గా కందుకూరి రామగౌడ్ నియామక జిల్లాలో బీసీ సాధికారిత సంఘం కార్యక్రమాలు రూపొందించుటకై కార్యక్రమాల నిర్వహణ కమిటీ జిల్లా కన్వీనర్ గా తంగేలపెల్లి మండలంకు చెందిన కందుకూరి రామాగౌడ్ ను నియమించడంతో పాటుగా,అలాగే జిల్లాలోనీ అన్ని బీసీ కులాను,బీసీ కమిటీలను సమన్వయ పరుస్తూ,రాజకీయాలకు అతీతంగా కార్యక్రమాలు నిర్వహించుటకు గాను జిల్లా స్థాయిలో బీసీ సాధికారిత సంఘం పక్షాన సమన్వయకమీటీని కూడ ఏర్పాటు చేయడం జరిగిందని నరేందర్ అన్నారు.జిల్లా సమన్వయ కమీటి పోలాస నరేందర్ జిల్లా అధ్యక్షులు గాజుల బాలయ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తీగల శేఖర్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జీ తార జిల్లా మహిళ అధ్యక్షులు పడిగెల మానస జిల్లా మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ మెరుగు జల జిల్లా మహిళ ప్రధాన కార్యదర్శి ఆంకారపు మహేష్ జిల్లా యువత అధ్యక్షులు గుజ్జె శివరాం జిల్లా యువత ప్రధాన కార్యదర్శి తూపుకారి సత్తయ్య పట్టణ అధ్యక్షులు ఇల్లందుల వెంకటేష్ పట్టణ ప్రధాన కార్యదర్శుల తో పాటుగా వివిధ మండలాల మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు ఇట్టి సమన్వయ కమిటీ లో ఉంటారని పొ లాస నరేందర్ తెలిపారు.

## అల్వాల్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మౌలిక సదుపాయాలు కొరకు జిల్లా

# డి ఎం హెచ్ ఓ. రఘునాథ్ రావుకు వినతి పత్రం అందజేశారు



**మల్కాజ్గిరి జిల్లా ఫిబ్రవరి 10 మనవార్త జిల్లా ప్రతినిధి అంతోని :** అల్వాల్ డివిజన్ లోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళ డాక్టర్లు సర్జన్ కొరకు ఆసుపత్రి లో మౌలిక వసతుల కొరకు జిల్లా డిఆర్ వో .రాధిక, జిల్లా డిఎంహెచ్ఓ. అధికారి రఘునాథ్ రావు వినతి పత్రం అందజేశారు.అల్వాల్ డివిజన్ బీజేపీ నాయకులుమాట్లాడుతూ.అల్వాల్ పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పేద మధ్యతరగతి ప్రజలకు మెరుగైన సేవలు చేస్తే అందుబాటులో వచ్చేలా కృషిచేసిన జిల్లా కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు.2019వ సంవత్సరంలో గత ప్రభుత్వం పాతదైనటువంటి అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సుమారు కోటి రూపాయల నిధులతో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలని నిర్మించాలని ప్రారంభించన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎన్నో రకాల ఇబ్బందులను ఎదుర్కొని 2024వ సంవత్సరం ఏప్రిల్ నెల నాటికి నూతన భవనం పూర్తయినప్పటికీ 2024లో జరిగిన ఎన్నికల్లో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం ఇక్కడ స్థానికంగా మల్కాజ్గిరి నియోజకవర్గంలో ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యే ఎన్నికవ్వడం అల్వాల్ ప్రాంతంలోని పేద మధ్యతరగతి ప్రజల ఆరోగ్యానికి శాపంగా మారిందన్నారు.2024 ఏప్రిల్ నాటికి పూర్తయినటు వంటి నూతన భవనాన్ని అనేక రకమైన రాజకీయ కారణాలకు వల్ల భవన నిర్మాణానికి కాంట్రాక్టర్కు సరైన సమయంలో నిధులు అందకపోవడం వల్ల భవనం నిర్మాణం పూర్తయినప్పటికీ ప్రారంభం నోచుకోకపోవడం స్థానికంగా ఉన్నటువంటి ప్రజల నుంచి తీవ్రమైన విమర్శలను ఎదుర్కోవడం వలన ఇలాంటి తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నప్పటికీ గత నెలలో జరిగిన కలెక్టర్ కార్యాలయంలో దిశా మానిటరింగ్ కమిటీలు అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గురించి కలెక్టర్ దృష్టికి తీసుకురావడం వెనివెంటనే రాజకీయాలకతీతంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సిబ్బందితోనే ప్రారంభించడం స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.నూతనంగా ప్రారంభించిన ఆరోగ్య కేంద్రంలో సరైన మెరుగైన మౌలిక సదుపాయాలు అలాగే మహిళలకు సంబంధించి ప్రసూతి గర్భిణీ స్త్రీలకు మెరుగైన మహిళా డాక్టర్లు గాని సర్జన్లు లేకపోవడం వల్ల గర్భిణీ స్త్రీలు చాలా ఇబ్బంది పడుతున్నారు. అలాగే ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలు స్కానింగ్ కు బ్లడ్ టెస్ట్, థైరాయిడ్, బిపి టెస్ట్ లాంటి డయాగ్నటిక్ సెంటర్ టీ హబ్ సెంటర్ లేకపోవడం వల్ల గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ బ్లడ్ టెస్ట్ లాంటి మొదలైన టెస్టులకు ప్రైవేటు డయాగ్నటిక్ సెంటర్ చుట్టూ తిరిగాల్సి వస్తుంది.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభించిన నాటి నుండి రోజుకు సుమారు 60 మంది నుండి నేడు 200 మంది అవుట్ పేషెంట్లు రావడం జరుగుతుంది. ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు కూర్చోవడానికి సరైన చైర్స్ బెంచీలు లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆసుపత్రి ఆవరణంలోని ఇంకా ఫ్లోరింగ్ చేయకపోవడం వల్ల వైద్య సేవలకు వచ్చే గర్భిణీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అల్వాల్ డివిజన్ లోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని సమస్యలను వెంటనే తీర్చాలని లేనిచో ఆసుపత్రి సమస్యలపై స్థానిక ప్రజలతో కలసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు.కార్యక్రమంలో అల్వాల్ డివిజన్ అధ్యక్షుడు కార్తీక్ గౌడ్, నియోజకవర్గ కో కన్వీనర్ మల్లికార్జున్ గౌడ్,జిల్లా నాయకులు చింతల మాణిక్య రెడ్డి,తూప్రాన్ లక్ష్మణ్,బాబి అధికారి,మహిపాల్ రెడ్డి, రాజు, సర్వేశ్వర్ రావు, అనిల్, వెల్ రాజ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ ట్రాఫిక్ పోలీసుల వాహన తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 25 మందికి 12,500/- వేల రూపాయల జరిమానా




**గజ్వేల్ ఫిబ్రవరి 10(మన వార్త ప్రతినిధి జీ మురళి)** గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్, మరియు ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా, 25, మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా ఈరోజు గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీమతి ప్రియాంక, మేడమ్ గారి ముందు హాజరుపరచగా విచారణ చేసి 25 మందికి ? 12,500/–వేల రూపాయల జరిమాన విధించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మురళి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.మురళి గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్

## వైశ్యులు సేవల్లో ముందుంటారు: ఉప్పల శ్రీనివాస్ గుప్త




**-ఐ వి ఎఫ్ ఆధ్వర్యంలో ఫ్రీజర్ అందజేత..**

**గజ్వేల్ ఫిబ్రవరి 10(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రభుత్వ దావఖాన వద్ద సోమవారం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో కీర్తిశేషులు గోలి వెంకటేశం, కీర్తిశేషులు తోట భూమలింగం, కీర్తిశేషులు ఆదిమూలం రాములు జ్ఞాపకార్థం, ఫ్రీజర్ అందజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్త, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ మానవసేవి మాధవసేవ అని వైశ్యులు వ్యాపార రంగంతో పాటు సేవారంగంలో ముందు ఉంటారని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో గజ్వేల్ వైశ్య నాయకులు తోట బిక్షపతి, గోలి సంతోష్, ఆదిమూలం నారాయణ సౌజన్యంతో ఫ్రీజర్ అందజేయడం జరిగిందని, అన్నారు, ప్రతి ఒక్కరు సేవ నిరత కలిగి ఉండాలని అన్నారు, ఈ కార్యక్రమంలో నంగునూరి సత్యనారాయణ, కొడిప్యాక నారాయణ, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు నేతి శ్రీనివాస్, యువజన అధ్యక్షులు ఎన్ సీ సంతోష్, కైలాస ప్రభాకర్, అత్తెల్లి కిషన్, ఉత్తనూరి సంపత్, దొంతుల సత్యనారాయణ, బ్రాహ్మణపల్లి బిక్షపతి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల నిర్మాణానికి భూమి పూజ చేసిన సిద్దం ఉజ్వల్‌రెడ్డి



**జహీరాబాద్, ఫిబ్రవరి 10 (మన వార్తా):** పాఠశాల గదులు శిథిలావస్థకు చేరడంతో కొత్త పాఠశాల భవన నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సిద్దం ఉజ్వల్ రెడ్డి, జహీరాబాద్ మాజీ ఎంపీపీ నారాయణ రెడ్డి లు భూమి పూజ చేశారు. జహీరాబాద్ మండలం చిరాగ్‌పల్లి గ్రామంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల శిథిలావస్థకు చేరడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ సిద్దం ఉజ్వల్‌రెడ్డి లు ప్రత్యేక చొరవ తీసుకుని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనాన్ని నిర్మిస్తున్నట్లు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి నర్సింహారెడ్డి, సీడీసీ చైర్మన్ ముబీన్, ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ గౌని శివకుమార్, నాయకులు నర్సింహారెడ్డి, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం




**గజ్వేల్ ఫిబ్రవరి 10(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఇందిరాపార్క్ చౌరస్తా వద్ద సోమవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నంగునూరి సత్యనారాయణ మనుమరాలు సిద్ధి వర్ష జన్మదినం పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ,కిరాణా అసోసియేషన్ అధ్యక్షుడు సిద్ది బిక్షపతి, వాసవి క్లబ్ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ అధ్యక్షుడు జగ్గయ్య గారి శేఖర్ మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా సిద్దిపేటకు చెందిన సిద్ధి వర్ష పుట్టినరోజు సందర్భంగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు అలాగే సిద్ధి వర్ష ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు, ఆర్యవైశ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం..



**జమ్మికుంట, ఫిబ్రవరి 10( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట మున్సిపల్ పరిధి వెంకటాద్రి నగర్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ సప్తదశ బ్రహ్మోత్సవాలు ఈ నెల 8వ తేది నుండి అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా సోమవారం తిరు కళ్యాణ మహోత్సవం పేద పండితుల మంత్రోచ్చారణ మధ్య నేత్ర పర్వంగా నిర్వహించారు. వేదికపై కళ్యాణ ప్రక్రియ భక్తులను ఆకట్టుకుంది. పూబంతులాట, మాల మార్పిడి నృత్యం వివిధ అలంకరణలు,వేదమంత్రాలు ఆనంద పరవశులను చేసింది. కళ్యాణ మహోత్సవాన్ని భక్తులు తిలకించి పులకించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంకాలం విష్ణు సహస్రనామం, స్తోత్ర పారాయణం, యాగశాలలో చతు స్థానర్చన, పూర్ణాహుతి, గరుడ వాహనం అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## మొలంగూర్ క్రాస్ రోడ్ వద్ద ఎక్స్ ప్రెస్ హాల్టింగ్

**శంకరపట్నం:ఫిబ్రవరి10(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండలం మొలంగూర్ క్రాస్ రోడ్ వద్ద ఎక్ ప్రెస్స్ బస్ హాల్టింగ్ కు కరీంనగర్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ ఉత్తర్వులు జారీ చేశారు. శంకరపట్నం మండలం తో పాటు వీణవంక, సైదాపూర్ మండలాలకు చెందిన ప్రయాణికులు మొలంగూర్ క్రాస్ రోడ్ వద్ద ఆర్టీసీ బస్సుల్లో వరంగల్,కరీంనగర్ వైపు వెళుతుంటారు. క్రాస్ రోడ్ వద్ద ఆర్టీసీ ఎక్ ప్రెస్స్ బస్ స్టాప్ లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయంపై రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు ఆర్టీసీ అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ మేరకు కరీంనగర్ రీజినల్ పరిధిలోని అన్ని డిపోలకు చెందిన ఆర్టీసీ బస్సులు ఆపాలని డిపో మేనేజర్లకు కరీంనగర్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో మొలంగూర్ గ్రామస్తులతో పాటు వీణవంక,సైదాపూర్ మండలాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ఎల్లాపూర్ లో ఘనంగా ఎస్పిఆర్ వార్షికోత్సవ వేడుకలు



**హసన్ పర్తి ఫిబ్రవరి10(మనవార్త ప్రతినిధి):** హనుకొండ జిల్లా హసన్ పర్తి మండలం, 65 వ డివిజన్ ఎల్లాపూర్ శివారులోని ఎస్పిఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సు పాఠశాలలో వార్షికోత్సవం వేడుకలు సగూటిన్ -2025 పేరుతో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా ప్రముఖ సినీగేయ రచయిత,పేరడీ పాటల పెన్నిధి జొన్నవిత్తుల రామలింగేశ్వర రావు, వందేమాతరం ఫౌండర్ అధ్యక్షులు రవీందర్ రావు హాజరైనారు. ముందుగా రమేష్ గురుజీ ఆధ్వర్యంలో తల్లిదండ్రులకు పాద పూజా కార్యక్రమాన్ని నిర్వహించగా,విద్యార్థులు తమ తల్లిదండ్రుల పాదాలను ప్రక్షాళన చేసి, తమ ప్రేమానురాగాలను చాటుకున్నారు. ఈ సందర్భంగా వందేమాతరం ఫౌండేషన్ అధ్యక్షులు రవీందర్ రావు మాట్లాడుతూ, ప్రపంచంలో మారుతున్న సంస్కృతితో యువత కొట్టుకుపోకుండా ఉండాలంటే ఇలాంటి భారతీయ సనాతన ధర్మాలను, అస్తిత్వాన్ని,ఆత్మ గౌరవాన్ని కాపాడుకోవాలని,అమ్మ ఒడి మొదటి బడి అని, ధర్మానికి సత్యానికి విలువలను ఇచ్చే సమాజం అవసరమని, విద్యార్థులలో మానవీయ విలువలను సంబంధాలను నేర్పాలని మనము గతించిన తర్వాత కూడా మన సంస్కృతి సాంప్రదాయాలను నిర్వర్తించే వారే నిజమైన మానవులని,ఆస్తికంటే ఆదర్శం గొప్పదని, ఆదర్శం కంటే ఆధ్యాత్మికత గొప్పదని, పిల్లలు దారి తప్పకుండా ఉండాలంటే సంస్కరణ నేర్పాలని, తల్లిదండ్రులకు చేసే పాదపూజ కన్నా మరేది గొప్పది లేదని,సాక్షాత్తు పార్వతీ పరమేశ్వరుల ప్రత్యక్ష రూపాలే మన తల్లిదండ్రులని,యద్భావం తద్భవతి అంటే మనము మనసులో గట్టిగా ఏదైనా చేయాలని అనుకున్న ఏదైనా జరగాలని బాగా కోరుకున్న అది కచ్చితంగా నెరవేరుతుందని, ఈ ఎస్ పి ఆర్ పాఠశాలలో చదివిన విద్యార్థులు అదృష్టవంతులని అన్నారు. రమేష్ గురూజీ మాట్లాడుతూ, విద్యార్థులు భవిష్యత్తులో భారతీయ సంస్కృతిని,ఆచారాలను, అలవర్చుకోవాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని పాఠశాలలో నా చేతుల మీదుగా నిర్వహించడం, నాకు చాలా ఆనందకరమైన సంతోషాన్ని కలిగించిందని అన్నారు. శంకర్ కళాబృందం తల్లిదండ్రుల గొప్పతనాన్ని పాటలలో వారి మధురస్వరంతో కార్యక్రమాన్ని ఎంతగానో అలరించారు. తదనంతరం జరిగిన కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన సినీ గేయ రచయిత, జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు మాట్లాడుతూ, పూర్వము రాజులు గురువులను నమ్మి గురుకులాల్లో వారి కుమారులకు విద్యను నేర్పించే వారిని, అదేవిధంగా తల్లిదండ్రులు ఈ పాఠశాలను నమ్మి వారి పిల్లలకు ఇక్కడ విద్యాబుద్ధులు నేర్పించడం నాకు నచ్చిందని, ఇక్కడ మానవీయ విలువలను నైతిక విలువలను పెంపొందించే విధంగా పాఠశాల కార్యక్రమాలు ఉన్నాయని, విద్యార్థులకు పరోపకార గుణాన్ని నేర్పించడం నాకు సంతోషాన్ని కలిగించిందని,విద్యార్థులలో ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించడం సంతోషకరమైన విషయమని,విద్యార్థులను అజ్ఞానం నుండి విముక్తిని కలిగించిన వారే నిజమైన గురువులని, సుఖస్య మూలం ధర్మః- ధర్మం సుఖానికి మూలమని,దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తి యువకులైన విద్యార్థులకు సాధ్యమని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేషగిరిరావు గారు మాట్లాడుతూ,విలువలతో కూడిన విద్య సంస్కారాన్ని నేర్పుతుందని, అలాంటి సంస్కారానికి నిలువెత్తు నిదర్శనమే మా ఎస్పిఆర్ పాఠశాల అని అన్నారు. అనంతరం వివిధ విభాగాలలో ప్రతిభను కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రులను, ఆహుతులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.




## నిరుపేదలకు మేరుగైన వైద్య సేవలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం



**ఫిబ్రవరి 10 మన వార్త ప్రతినిధి.**
సీఎంఆర్ఎఫ్ చెక్కును అందించిన వెల్జాల్ కాంగ్రెస్ నాయకులు రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం మాదాయ పల్లి గ్రామంలో కొత్తూరు పార్వతమ్మ కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స చేయించుకుని అట్టి బిల్లును స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి కి ఇవ్వడం జరిగింది సహకారంతో మంజూరైన 17500 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్ స్థానిక నాయకులతో కలిసి కొత్తూరు పార్వతమ్మకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెల్జాల్ ఉపసర్పంచ్ అజీజ్ స్థానిక నాయకులు ఏం యాదయ్య, ఏ శ్రీనివాస్ గౌడ్ చిలకం ఆంజనేయులు, బి.రవీ కుమార్, టి భాస్కర్ , బుషమోని చంద్రమౌళి, భయ్య నిరంజన్, కొత్తూరు చెన్నయ్య, శీలం కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## కుంభమేళాలో స్నానమాచరించిన మంత్రి కోమటిరెడ్డి విప్ బీర్ల ఐలయ్య




**-రాష్ట్ర ప్రజలతో పాటు నియోజక వర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి..**

**-144 సంవత్సరా తర్వాత వచ్చే కుంభమేళలో స్నానం చేయడం మా పూర్వజన్మ సుకృతం..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 10 / మన వార్త జిల్లా ప్రతినిధి**
ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ ప్రాంతంలో మహా కుంభమేళలో పుణ్య స్నానాల కార్యక్రమం ఉత్సాహంగా సాగుతుంది. 144 సంవత్సరాల తర్వాత వచ్చే కుంభమేళలో కోట్లాది మంది భక్తులు పుణ్యస్నానాలను ఆచరిస్తున్నారు. సోమవారం రోజు తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల , సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య ఆదివారం రోజు హైదరాబాద్ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టులో ఫ్లైట్ ఎక్కి ఉత్తరప్రదేశ్ కు వెళ్లారు. అక్కడ ప్రయాగ్ రాజ్ కుంభమేళలో పాల్గొని పుణ్య స్నానాలను ఆచరించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య మాట్లాడుతూ మహా కుంభమేళలో పాల్గొని పుణ్యస్నానాలు ఆచరించడంతో తమ జీవితం ధన్యమైందన్నారు. 144 సంవత్సరాల తర్వాత నిర్వహించే మహా కుంభమేళా ప్రతి ఒక్కరి జీవితంలో ఈ ఘట్టం చారిత్రాత్మక క్షణం అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆలేరు నియోజకవర్గం ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని , పాడిపంటలు సమృద్ధిగా పండాలని , స్వామి వారి ఆశీర్వాదం ఉండాలని మొక్కులు చెల్లించి పుణ్య స్నానం ఆచరించడం జరిగిందన్నారు.

## ప్రారంభమైన శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం 86వ బ్రహ్మోత్సవాలు..



**జమ్మికుంట, ఫిబ్రవరి 10( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంటలో శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయ (బొమ్మల గుడి) బ్రహ్మోత్సవాలు సోమవారం నుండి ప్రారంభమయ్యాయి. కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం మైన అతిపురాతనమైన శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయ (బొమ్మల గుడి) షెడ్ శీతి 86వ బ్రహ్మోత్సవాలు సోమవారం నుండి ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు 15 న తేది వరకు అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో జరగనున్నాయి. ఇందులో భాగంగా మొదటి రోజు స్వామివారి ధ్వజారోహణ ఘనంగా నిర్వహించారు. ఆలయ ట్రస్టీలైన కొండూరు సభ్యులు అమర్నాథ్ దంపతులచే ఆలయ అర్చకులు మండలేములవేణుగోపాల్ శర్మ మంత్రోచ్చారణ తో ధ్వజారోహణము మరియు అగ్ని ప్రతిష్ట ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. శివ నామస్మరణతో దేవాలయం మారుమోగింది. 11వ తేదీ మంగళవారం నిత్యాసేవా ఎదుర్కోల్లు,12 వ తేదీ బుధవారం అన్నపూర్ణ విశాలాక్షి సమేత శ్రీ విశ్వేశ్వర స్వామి కళ్యాణోత్సవం, 13వ తేదీ గురువారం పెద్ద రథం,14వ తేదీన శుక్రవారం చిన్న రథం ఊరేగింపు,15వ తేదీ శనివారం పవళింపుసేవ,ఏకాంత సేవ స్వామి వారి గర్భాలయ ప్రవేశం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సేవాసమితి,ఆలయ కార్యనిర్వహణాధికారి,ప్రధాన అర్చకులు తెలిపారు. బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి అండగా మైనంపల్లి హన్మంతన్న



**గజ్వేల్ ఫిబ్రవరి 10(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

గజ్వేల్ నియోజకవర్గం వర్గల్ మండల్ సింగాయపల్లి గ్రామంలో సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అనిల్ రెడ్డి గారి పెదనాన్న గత 4 రోజుల క్రితం మరణించడంతో ఈ రోజు వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యాన్ని ఇచ్చిన హన్మంతరావు గారు,బండారు శ్రీకాంత్ రావు గారు..ఈ కార్యక్రమంలో %ూజజ% అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత రావు,మెదక్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్,దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి,చిటుకుల మహిపాల్ రెడ్డి,నాయిని యాదగిరి,మల్లారెడ్డి,బంగారు రెడ్డి,హన్మంత రెడ్డి,రెడ్డమైన లింగం,సట్టాగౌడ్,తూంకుంట విష్ణు రెడ్డి,పిట్ల రాజు,రాజశేఖర్రెడ్డి,జానీ,ప్రవీణ్,సల్మాన్,విష్ణు,శ్రవణ్,మహబూబ్,వెంకటేష్,ప్రశాంత్,స్వామి తదితరులున్నారు.

## కరాటే పోటీలలో హుజురాబాద్ విద్యార్థుల ప్రతిభ




**హుజురాబాద్, ఫిబ్రవరి 10 ( మన వార్త ప్రతినిధి):**

హైదరాబాద్ లోని ఎల్బీనగర్ ఇండోర్ స్టేడియంలో ఆదివారం జరిగిన మార్షల్ ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ కరాటే పోటీలలో గ్లోబల్ షోటోఖాన్ కరాటే దూ ఇండియా హుజురాబాద్ విద్యార్థులు ప్రతిభ చాటారు. 12 సంవత్సరాల బ్లాక్ బెల్ట్ కేటగిరి కటాస్ లోఎస్.కె షాదుల్లా బాబా గోల్డ్ మెడల్, 15 సంవత్సరాల అమ్మాయిల విభాగంలో ఆరెంజ్ కేటగిరిలో కటాస్ జన్ను కావ్య గోల్డ్ మెడల్, 14 సంవత్సరాల అమ్మాయిల విభాగంలో కటాస్ లో ఓ సన్నిహిత గోల్డ్ మెడల్, 8 సంవత్సరాల విభాగంలో అమ్మాయిల కేటగిరి కటాస్ లో హమేరా తస్లీ గోల్డ్ మెడల్, 13 సంవత్సరాల అబ్బాయిల విభాగంలో వైట్ బెల్ట్ కేటగిరీ లో ఆదిత్య వర్ధన్ గోల్డ్ మెడల్, 11 సంవత్సరాలు ఎల్లో బెల్ట్ కేటగిరీలో సిహెచ్ సాయి చరణ్ కటాస్ లో సిల్వర్ మెడల్, ఆరు గోల్డ్ మెడల్స్, ఒకటి సిల్వర్ మెడల్ ఈ కరాటే పోటీలలో పాల్గొని బహుమతులు సాధించారన్నారు. ఈ విద్యా ర్థులను హుజురాబాద్ టౌన్ సిఐ తిరుమల్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్, తెలంగాణ రిటైర్డ్ ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు చందుపట్ల జనార్దన్, టౌన్ ఎస్ఐ యూసుఫ్ అలీ, ఏఎంసి మాజీ డైరెక్టర్ ఖాలిద్ హుస్సేన్, మైనార్టీ నాయకుడు మహమ్మద్ అలీమ్, జ్యోతిరావు పూలే కమిటీ చైర్మన్ ఉప్పు శ్రీనివాస్ పటేల్, ఫ్రూట్స్ వ్యాపారి మొహమ్మ ద్ సలీం, న్యూ కాకతీయ స్కూల్ ప్రిన్సిపాల్ బి రాజ్ కుమార్, డైరెక్టర్స్ టీ గోపాల్, ఏం వెంగళ రావు, గ్లోబల్ షోటోఖాన్ కరీంనగర్ జిల్లా అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు అంబాల ప్రభాకర్, తులసి లక్షణామూర్తి. తదితరులు ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

## కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తెలిపిన బీ జె పి నాయకులు



**జమ్మికుంట, ఫిబ్రవరి 10( మన వార్త ప్రతినిధి):**

భాగ్యనగర్ యదావిధిగా నడవడానికి మంత్రి బండి సంజయ్ కుమార్ చొరవ తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బీ జె పి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. సికింద్రాబాద్ టు సిర్పూర్ కాగజ్ నగర్ భాగ్యనగర్ ఎక్స్ప్రెస్ రైలు రైల్వే అభివృద్ధి పనులతో ఆటంకం ఉందని ఈ నెల 10వ తేది నుండి 20 వ తేదీన వరకు నిలిపి వేస్తున్నట్లు రైల్వే అధికారుల నిర్ణయం వలన భాగ్యనగర్ ఎక్స్ప్రెస్ 11 రోజులపాటు రద్దు చేయడం పట్ల ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ దృష్టికి బీ జె పి నాయకులు తీసుకువెళ్లారు. తక్షణమే స్పందించిన మంత్రి భాగ్యనగర్ రైలు ను యధావిదంగా నడిపించుటకు అధికారిని ఆదేశించడంతో యదావిధిగా నడుస్తున్నట్లు తెలిపారు. బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేందర్, బిజెపి జమ్మికుంట మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీకి నామినేషన్ దాఖలు చేసిన ఇంద్ర గౌడ్



**గజ్వేల్ ఫిబ్రవరి 10(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

పట్టభద్రుల ఎమ్మెల్సీకి నామినేషన్ దాఖలు చేసిన ఇంద్ర గౌడ్ సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన యువ నాయకుడు సిలివేరి ఇంద్ర గౌడ్ సోమవారం కరీంనగర్ లో ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడానికి నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు ఈ సందర్భంగా ఇంద్ర గౌడ్ మాట్లాడుతూ యువత రాజకీయాల్లోకి రావాలని గజ్వేల్ ఎమ్మెల్యేగా, మెదక్ ఎంపీగా పోటీ చేశానని, అలాగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా పోటీ చేయడానికి నామినేషన్ పత్రాలు దాఖలు చేయడం జరిగిందని, పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు నాకు వేసి నన్ను ఆశీర్వదించాలని, నాకు ఒక అవకాశం కల్పించాలని ఓటర్లకు విన్నవించారు.

## వాలీబాల్ కిట్ ను పంపిణీ చేసిన వోల్లాల వెంకటేష్...



**-మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వోల్లాల వెంకటేష్ గౌడ్..**

**ఇల్లంతకుంట ఫిబ్రవరి: 10 ( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు )**

ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో యువకులకు సోమవారం రోజున మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వోల్లాల వెంకటేష్ గౌడ్ వాలీబాల్ కిట్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని క్రీడలలో మానసికోల్లసాన్ని ఇస్తాయని క్రీడలతోపాటు చదువులో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కులగనణ సర్వే తప్పులతడక....



**-బీసీ కులగణనపై కాంగ్రెస్ ప్రభుత్వం కాకి లెక్కలు..**

**-తెలంగాణలో 50 నుంచి 52 శాతం బీసీలు ఉన్నారు..**

**-స్థానిక ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్ల పెంచడం కోసం అసెంబ్లీలో బిల్లు పెట్టాలి..**

**-మీడియా సమావేశంలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ వెల్లడి..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 10 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి -భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో సోమవారం రోజు నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్ పాల్గొని మాట్లాడుతూ కులగణన విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తప్పుదారి పట్టిస్తుంది. బీసీలను వాస్తవంగా గణించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాకి లెక్కలు చెబుతుంది. సమగ్ర కుటుంబ సర్వేతో బీసీలకు పెద్దపీట వేసింది కేసీఆర్ ప్రభుత్వమే..బీసీల సంఖ్యను సరిగ్గా తేల్చడంలో కాంగ్రెస్ సర్వే పూర్తిగా విఫలమైందన్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్ల పెంచడం కోసం అసెంబ్లీలో బిల్లు పెట్టాలి. అసెంబ్లీలో లఘు చర్చతో లాభం లేదు. బీసీ లంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకు అంత చిన్న చూపు..? "మేమెంతుంటే... మాకంత వాటా" అంటూ రాహుల్ గాంధీ నినాదం ఇచ్చారు. ఆ ప్రకారం 46.3 శాతం బీసీలు , 10 శాతం బీసీ ముస్లింలు..మొత్తం కలిపి 56 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలి. రాజ్యాంగం పట్టుకొని దేశమంతా తిరిగే రాహుల్ గాంధీ..బీసీల విషయంలో ఎందుకు వెనక్కి తగ్గుతున్నారన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో 83 లక్షల ఇళ్లు...3.5 కోట్ల జనాభా ఉన్నట్లు తేలింది. 2014 లో కేసీఆర్ నిర్వహించిన సమగ్ర సర్వే లో 1.03 కోట్ల ఇళ్లు , 3 కోట్ల 68 లక్షల జనాభా అని తేలింది..అప్పుడు నాలుగేళ్ల వ్యవధిలో చేసిన సర్వేలోనే 20 లక్షల ఇళ్ళు పెరిగాయి. 2014 -2024 వరకు పదేళ్ళలో ఎన్ని ఇళ్ళు ఎంత జనాభా పెరిగి ఉండలి..? ఎన్ని కుటుంబాలు పెరగాలి..? కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల చేసిన సమగ్ర కుల గణనతో కోటి 15 లక్షల ఇళ్లు ఉన్నాయని చెబుతుంది. జనాభా మూడు కోట్ల 70 లక్షలు అని చెప్తుంది. 2011 నుంచి 14 వరకు 20 లక్షల ఇల్లు పెరిగితే...2014 నుంచి పదేళ్లలో సుమారు 60 లక్షల కుటుంబాలు పెరగాలి. ఏ లెక్కన చూసినా తెలంగాణలో 50 నుంచి 52 శాతం బీసీలు ఉన్నట్లు తెలుస్తుంది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం 46.2శాతం ఉన్నట్లు తేల్చడం చాలా బాధాకరం. ఇది కరెక్టా అని సీఎం రేవంత్ రెడ్డి గుండెమీద చేసుకుని చెప్పాలన్నారు. ఈ కాకి లెక్కలతో అయినా బీసీల రిజర్వేషన్ల పెంచడం కోసం అసెంబ్లీలో బిల్లు పెట్టాలి..తక్షణమే రిజర్వేషన్లను పెంచిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇదే తరహా మోసాన్ని బీహార్ , కర్నాటకలో చేసింది..తెలంగాణలో కూడా మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. సకల జనుల సర్వేకు , ఇప్పటి ఈ సర్వేకు 21 లక్షల బీసీ జనాభా తేడా కనిపిస్తుంది. సకల జనుల సర్వేలో ఓసీల జనాభా చాలా తక్కువ అని తేలింది..ఈ సర్వేలో చాలా ఎక్కువగా చూపిస్తుంది. దీని వెనుక మతలబు ఏమిటో ప్రభుత్వమే చెప్పాలి. కేవలం ఓసీల జనాభా పెరిగి బీసీ , ఎస్సీ , ఎస్టీల జనాభా తగ్గుతుందా..? సకల జనుల సర్వే ద్వారా కేసీఆర్ మొదటి అడుగు వేశారు. సకల జనుల సర్వే డేటా ఆధారంగా కేసీఆర్ అనేక పథకాలు , కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ సం క్షేమ సంఘం....



**గంభీరావుపేట ఫిబ్రవరి 10 మన వార్త ప్రతినిధి**

గంభీరావుపేట మండలం ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు శాత్ర బోయిన లక్ష్మణ్ ముదిరాజ్ పెద్దమ్మ తల్లి ముదిరాజ్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చొక్కాల రాముముదిరాజ్ మహారాజ్ సభ రాష్ట్ర ఉపాధ్యక్షులు పర్శ హన్మాండ్లు మత్స్యపరిశ్రామిక సహకార సంఘం జిల్లా చైర్మన్ చొప్పరి రామచంద్రం బీసీ స్టడీ సర్కిల్ జిల్లా డైరెక్టర్ జిల్లా వెంకటస్వామి మండల ప్రధాన కార్యదర్శి పిట్ల బాబు నూతనంగా ఎన్నికైన జిల్లా ప్రధాన కార్యదర్శి సారుగు నరేష్ జిల్లా ఉపాధ్యక్షులు. శివంది దేవేందర్ మరియు పంబాల దేవరాజు జిల్లా కార్యదర్శి. పెరుమెల్లి రమేష్ గౌడుగు శంకర్ తునికి నరేష్ మరియు సంయుక్త కార్యదర్శి జంగంపల్లి శేఖర్ మండల ఉపాధ్యక్షులు. ముచ్చ ఆనందం మరియు పిట్ల నర్సయ్య కోశాధికారి తోక దేవదాస్ సంయుక్త కార్యదర్శి రంగు దేవయ్య. గౌరవ మండల అధ్యక్షులు వీరబోయిన రమేష్. మండల మాజీ అధ్యక్షులు ఓరుగంటి నర్సింహులు. మత్స్యశాఖ మార్కెటింగ్ సొసైటీ అధ్యక్షులు నాగారపు దేవేందర్ రైతుబంధు మాజీ మండల అధ్యక్షులు ద్యానబోయిన రాజేందర్ మరియు ఏఎంసీ మాజీ చైర్పర్సన్ సుతారి బాలవ్వ గంభీరావుపేట గ్రామ శాఖ అధ్యక్షులు పిట్ల నరసయ్య మరియు మండల సంఘం డైరెక్టర్స్ అలాగే 15 గ్రామాల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు సభ్యులు పాల్గొన్నారు

# పాత్రికేయుడి కుటుంబాన్ని పరామర్శ..



**జమ్మికుంట, ఫిబ్రవరి 10( మన వార్త ప్రతినిధి):**

నినాదం వార్త పత్రిక హుజురాబాద్ అయిత రాధా కృష్ణ తల్లి రాజ్యలక్ష్మి అనారోగ్యంతో సోమవారం మృతిచెందగా. వారి కుటుంబాన్ని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి క్రిష్ణా రెడ్డి పరామర్శి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం కృష్ణారెడ్డి మాట్లాడుతూ అయిత రాజ్యలక్ష్మి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం కల్పించాలని కోరారు. జిల్లా అధ్యక్షుడు వెంట బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు,జిల్లా కార్యదర్శి నరసింహ రాజు,బిజెపి జమ్మికుంట పట్టణ మాజీ అధ్యక్షుడు జీడి మల్లేష్, హుజురాబాద్ మండల ప్రధాన కార్యదర్శి కొండాల్ రెడ్డి తదతరులు వున్నారు.

# అపన్నహస్తం కోసం ఎదురుచూపు..



**- బ్రెయిన్ స్ట్రోక్తో ఆస్పత్రిలో చికిత్స...**

**-వైద్యానికి దాతల సహకారం అందించాలని ఆచార్య రామకృష్ణరావు వేడుకోలు.**

**జమ్మికుంట, ఫిబ్రవరి 10 ( మన వార్త ప్రతినిధి):**

జమ్మికుంట పట్టణంలోని కేశవపూర్ శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయం పాఠశాలలో 1999 నుంచి 2012 వరకు తెలుగు ఆచార్యుడిగా పని చేసిన వేదుల రామకృష్ణరావు తన సతీమణికి వైద్యం చేయించడానికి ఆర్థిక స్థోమత లేక దీనావస్థను ఎదుర్కొంటున్నారు. ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్నారు. రామకృష్ణరావు సతీమణి లక్ష్మికి 2019లో స్వైన్ఫ్లూకు గురయ్యారు. ఆమె ఊపిరితిత్తులు అప్పుడే చాలా వరకు దెబ్బతిన్నాయి. 2022లో ఆమెకు బ్రెయిన్ స్ట్రోక్ రావడం వల్ల పక్షవాతం వచ్చింది. 2024 జూలైలో మొదటి వారంలో షుగర్ లెవెల్స్ పడిపోయి స్పృహ కోల్పోయారు. పక్షవాతం వల్ల ఆమె మంచానికే పరిమితమయ్యారు. 2019 నుంచి ఆమె ఆరోగ్యం కోసం కుటుంబ సభ్యులు ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నారు. ఉపాధ్యాయునిగా ఎందరో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన గురువుకు సాయం చేసేందుకు తోచినంతలో దాతలు ముందుకు రావాలని పలువురు కోరుతున్నారు. బ్రెయిన్ స్ట్రోక్తో బాధపడుతున్న తన తల్లి లక్ష్మి చికిత్సకు సాయం చేయాలని శ్రీనివాస్ విజ్ఞప్తి చేస్తున్నారు. దాతలు స్పందించి 98481 37155 నంబర్కు ఫోన్ పే ద్వారా తోచినంతలో సాయం చేయాలని కోరారు.